క్లుప్తంగా

మెయిన్‌రోడ్డు 'నాడు-నేడు'



నేడు విశాలంగా నిర్మించిన వంద అడుగుల మెయిన్‌రోడ్డు

నర్సీపట్నం : పట్టణంలో నూతనంగా నిర్మించిన వంద అడుగుల మెయిన్ రోడ్డు అద్దంలా మెరిసిపోతుంది. కొన్ని దశాబ్దాలుగా మెయిన్ రోడ్డు విస్తరణకు నోచుకోలేదు. మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ఎన్నికలు వచ్చినప్పుడల్లా మెయిన్ రోడ్డు విస్తరణను ప్రచారస్త్రంగా వాడుకోవడం తప్ప కార్యరూపం దాల్చలేదు. పట్టణ ప్రజలకు హామీ ఇవ్వకపోయినా మొదటిసారి ఎమ్మెల్యే అయిన పెట్ల ఉమాశంకర్ గణేష్ మెయిన్ రోడ్డు విస్తరణకు సంకల్పించారు. ప్రభుత్వం రోడ్డు విస్తరణకు రూ.10.66 కోట్లు మంజూరు చేసింది. రోడ్డు విస్తరణ పనులకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి స్వయంగా శంకుస్థాపన చేశారు. రాజకీయంగా రోడ్డు విస్తరణకు ఎన్ని అడ్డంకులు సృష్టించిన 60 అడుగుల రోడ్డును వంద అడుగులకు విస్తరించారు. రోడ్డు విస్తరణతో పాటు సెంట్రల్ లైటింగ్, బ్యూటిఫికేషన్ చేయడంతో పట్టణం శోభను సంతరించుకుంది. ఓటేసేందుకు నర్సీపట్నం మీదగా వారి వారి స్వగ్రామాలకు వెళ్లే వారంతా ఇది నర్సీపట్నమేనని చర్చించుకుంటున్నారు.



నాడు మెయిన్ రోడ్డు దుస్థితి

ఎన్నికల వేళ పలకరించిన వరుణుడు

కోటవురట్ల : ఎన్నికల వేళ వరుణుడు చల్లగా పలకరించాడు. ఇప్పటి వరకు అభ్యర్థులు, నాయకులు మండుటెండల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించగా శాంతించిన వరుణుడు ఒక్కసారిగా చల్లబడి వర్షించాడు. ఓటర్లు చల్లటి వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా పరిస్థితులు ఏర్పడ్డాయి. మండలంలో ఆదివారం వర్షం కురిసింది. వాతావరణంలో మార్పు చోటు చేసుకుని చల్లబడడంతో అంతా ఉపశమనం పొందుతున్నారు. పలు ప్రాంతాలలో చిరు జల్లుల నుంచి భారీ వర్షం కురిసింది. దాంతో రహదారులు జలమయమయ్యాయి. పొలాల్లోకి నీరు చేరింది.

ఓటరు స్లిప్పుల పంపిణీ

మాడుగుల రూరల్: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఓటరు స్లిప్‌లు ఆదివారం పంపిణీ చేశారు. బూత్ స్థాయి అధికారులు(బీఎల్వోలు)గా ఉన్న గ్రామ సచివాలయ ఉద్యోగులు పోలింగ్ కేంద్రాలు వారీగా ఓటరు స్లిప్‌లు ఓటర్లుకు అందిస్తున్నారు. మండలంలో 69 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. బూత్‌లు వారీగా ఓటరు స్లిప్‌లు పది రోజులు నుంచి పంపిణీ చేస్తున్నారు.

వైద్య పరీక్షలు తప్పనిసరి



మందులు అందజేస్తున్న డాక్టర్ సాంబమూర్తి

అనకాపల్లి: మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి వ్యక్తి వయస్సుతో సంబంధం లేకుండా వైద్యుల సూచనల ఏడాదికి రెండు సార్లు మేరకు వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఎన్టీఆర్ వైద్యాలయం విశ్రాంతి వైద్యుడు డి.సాంబమూర్తి తెలిపారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ప్రజా ఆరోగ్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఆరోగ్య వేదికను 2016లో స్థాపించినట్టు చెప్పారు. ఈ వేదిక ఆధ్వర్యంలో ప్రతి రెండు నెలలకు ఒకసారి ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు మీనేంద్ర కుమార్, వేదిక సభ్యులు, రోగులు పాల్గొన్నారు.

విజ్ఞతతో ఓటెయ్యండి

- గత ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో రూ.3 వేల కోట్ల మేర లబ్ధి
- డీబీటీ, నాన్ డీబీటీ పథకాల కింద ప్రతి కుటుంబానికి ప్రయోజనం
- పాయకరావుపేట, నర్సీపట్నం నియోజకవర్గాల్లో ఎన్నడూ లేనంత అభివృద్ధి

• నేడు సంక్షేమం

జగనన్న ఐదేళ్ల పాలనలో నియోజకవర్గంలో జరిగిన సంక్షేమం

- 41 వేల మంది రైతులకు రైతు భరోసా కింద రూ.243 కోట్లు చెల్లింపు
- 1.34లక్షల మందికి అమ్మఒడి కింద రూ.161 కోట్లు చెల్లింపు
- 16 వేల మందికి వైఎస్సార్ చేయూత కింద రూ.803 కోట్లు చెల్లింపు
- 67వేల మందికి వైఎస్సార్ ఆసరా కింద రూ.160 కోట్లు చెల్లింపు
- 47వేల మందికి పింఛన్లు రూ.3వేలు చొప్పున రూ.127 కోట్లు చెల్లింపు
- 31 వేల మందికి కాపు నేస్తం పథకం కింద రూ 47 కోట్లు చెల్లింపు
- 12 వేల మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ, ఇళ్లు మంజూరు

గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి

- రూ.567 కోట్లతో 211 పాఠశాలల్లో నాడు నేడు పనులు
- రూ.12 కోట్లతో గడప గడపకు ప్రభుత్వం కింద రోడ్లు సిమెంట్ కాలువల నిర్మాణం
- రూ.65 కోట్లతో నియోజకవర్గంలో 112 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం, మరమ్మతు పనులు
- రూ.6 కోట్లతో నక్కపల్లి, కోటవురట్ల ఏరియా ఆస్పత్రులు 50 పడకల స్థాయికి పెంపు, అదనపు భవనాల నిర్మాణం
- రూ.3 కోట్లతో పాయకరావుపేట, ఎస్‌రాయవరం పీహెచ్‌సీలకు నూతన భవనాల నిర్మాణం,
- రూ.67 కోట్లతో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్లు నిర్మాణం
- రూ.3 కోట్లతో పాయకరావుపేట మెయిన్‌రోడ్డు నిర్మాణం వంటి అభివృద్ధి పనులు చేశారు.

ఇవికాక నక్కపల్లిలో డిగ్రీ కళాశాల మంజూరు చేశారు. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా వాటిని కూడా జగనన్న ప్రభుత్వం నెర వేర్చడం గమనార్హం.

విశ్వసనీయతే గీటురాయి...



గడచిన ఐదేళ్లలో జగనన్న ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలే మాకు శ్రీరామరక్ష. ప్రజలను ఓటు అడిగే హక్కు మాకే ఉంది. ప్రతి గడపలోను లబ్ధి కలిగింది. మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలన్నీ నెరవేర్చడం జరిగింది. పార్టీలు, కుల మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేశాం. అన్ని వర్గాల వారికి లబ్ధి కలిగింది, ప్రతి గడపలోను లబ్దిదారులు న్నారు. వారంతా జగనన్న మళ్లీ రావాలని కోరుకుంటున్నారు. మా గెలుపు నల్లేరుపై నడకే.

–కంబాల జోగులు, ఎమ్మెల్యే అభ్యర్థి

నక్కపల్లి : నియోజకవర్గంలో ఐదేళ్ల జగనన్న పాలనలో సంక్షేమం రాజ్యమేలింది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చడంతో ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా సుఖసంతోషాలతో ఉన్నారు. కరోనా వంటి మహమ్మారి విజృంభించిన సమయంలో కూడా సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగించిన జగనన్నకు ఓటర్లు మరోసారి జైకొట్టే పరిస్థితులు కనిపిస్తున్నాయి. గడప గడపకు ప్రభుత్వం, మా నమ్మకం నువ్వే జగనన్న, వై ఏపీ నీడ్స్ జగనన్న అనే కార్యక్రమాల ద్వారా వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలంతా గడచిన రెండేళ్లుగా ప్రజలతోనే మమేక మవుతున్నారు. ఒక్కో గ్రామానికి నాలుగు నుంచి ఐదు పర్యాయాలు సందర్శించి ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమాలు ప్రజల్లో జగనన్న పాలనపై మరింత నమ్మకం పెంచాయి.

పథకాలే విజయ సోపానాలు

వైఎస్సార్‌సీపీకి ప్రభుత్వ పథకాలే ప్రచారాస్త్రాలుగా మారాయి. ఐదేళ్లలో తాము చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ఓట్లు అభ్యర్థించారు. దీంతో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ప్రతి గడపలోను లబ్ధి కలిగిందని, మరో ఐదేళ్లు జగనన్నే ముఖ్యమంత్రిగా ఉండాలని తామంతా కోరుకుంటున్నామని ప్రజలు చెబుతున్నారు.



నక్కపల్లి ఆస్పత్రిలో కొత్తగా నిర్మించిన అదనపు భవనాలు



పాయకరావుపేటలో కొత్తగా నిర్మించిన మెయిన్‌రోడ్డు



దేవవరంలో నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం

• నాడు సంక్షోభం

టీడీపీ హయాంలో నిర్లక్ష్యం



టీడీపీ హయాంలో తరగతి గదిలో నేలపై కూర్చుని విద్య అభ్యసిస్తున్న చిన్నారులు

- ఈ నియోజకవర్గంలో 2019 ఎన్నికల్లో ఓటమి పాలయిన తెలుగుదేశం పార్టీ నాయకులు తర్వాత నాలుగేళ్ల పాటు కనుమరుగయ్యారు.
- 2014 నుంచి 2019 వరకు టీడీపీ పాలనలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదు.
- నక్కపల్లిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని, ఆస్పత్రిని 50 పడకల స్థాయికి పెంచుతామని హామీ ఇచ్చారు. పాయకరావుపేట మెయిన్‌రోడ్డు విస్తరిస్తామని ప్రకటించి ఓట్లేయించుకుని మోసం చేశారు.
- రైతు రుణాలు మాఫీ చేస్తామని, మహిళలు బ్యాంకులో తాకట్టు పెట్టిన బంగారు విడిపించేస్తానని, బ్యాంకుల వాయిదాలు కట్టొద్దని, వడ్డీ కట్టొద్దని చంద్రబాబు చెప్పిన మాటలు నమ్మి ప్రజలంతా మోసపోయారు.
- చంద్రబాబు రుణమాఫీ చేయకపోవడంతో మహిళలు తమకు కాస్తో కూస్తో ఉన్న ఆభరణాలు అమ్ముకుని బ్యాంకు బాకీలు తీర్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. కరోనా సంక్షోభంలో కూడా టీడీపీ నాయకులు గాని, ప్రస్తుతం పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి గాని పత్తా లేకుండా పోయారు. ఇప్పుడు ఓట్ల కోసం గ్రామాల్లోకి రావడంతో ప్రజలు నిలదీస్తున్న పరిస్థితులు ఎదురవుతున్నాయి.



జగనన్న ప్రభుత్వ హయాంలో అన్ని సదుపాయాలతో తరగతి గది

ఓటుకు వేళాయె..

- పోలింగ్‌కు సర్వం సిద్ధం
- నియోజకవర్గంలో 262 పోలింగ్ కేంద్రాలు
- 2500 మంది సిబ్బంది, గట్టి బందోబస్తు



ఈవీఎం, వీవీ ప్యాట్ మెషీన్లతో తరలివెళ్తున్న పోలింగ్ సిబ్బంది



ఎన్నికల విధులకు హాజరైన పోలింగ్ సిబ్బంది



ఆర్టీసీ డీఎం ధీరజ్‌కు సూచనలు చేస్తున్న రిటర్నింగ్ అధికారి జయరాం

నర్సీపట్నం : ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సోమవారం జరగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు ఈవీఎం, వీ.వీ.ప్యాట్ మిషన్లతో పోలింగ్ సిబ్బంది తరలివెళ్లారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు ఆదివారం ఉదయమే ఎన్నికల విధులకు హాజరయ్యే పీవో,ఏపీవో, సిబ్బంది అనుకున్న సమయానికి శిబిరానికి చేరుకున్నారు. రిటర్నింగ్ అధికారి ఆదేశాల మేరకు పీవో, ఏపీవో, సిబ్బందికి పోలింగ్ కేంద్రాలను కేటాయించారు. వీరందరికీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రి అందజేసారు. సిబ్బందికి భోజన సదుపాయం, ఇతర సౌకర్యాలపై ఎలాంటి లోపాలు తలెత్తకుండా రిటర్నింగ్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి జయరాం మాట్లాడుతూ యోజకవర్గంలోని నర్సీపట్నం, నాతవరం, గొలుగొండ, మాకవరపాలెం మండలాల్లో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు 262 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 2,08,873 మంది ఓటు హక్కు వినియోగించుకునేందుకు 262 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల నిర్వహణకు పీవో, ఏపీవోలు, సెక్టార్ ఆఫీసర్లు మొత్తం 2,500 మందిని వినియోగిస్తున్నామన్నారు. 24 రూట్లుగా విభజించి 48 ఆర్టీసీ బస్సులు, 9 టాటా మ్యాజిక్ వ్యాన్‌ల్లో సిబ్బంది తరలింపునకు వినియోగించామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎలక్షన్ కమిషన్ ప్రతి పోలింగ్ స్టేషన్ సిబ్బంది భోజన సదుపాయం, చిన్న చిన్న అవసరాలకు రూ.8 వేలు ఇచ్చామన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన ఆయా పోలింగ్ పోలింగ్ స్టేషన్లకు 200 మీటర్ల దూరంగా ఉండాలన్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.

59 కేంద్రాల్లో ఎన్నికలు

మాకవరపాలెం: సార్వత్రిక ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలోని మొత్తం 46,406 మంది ఓటర్లకుగాను 59 బూత్‌ల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల నిర్వహణకు 354 మంది పోలింగ్ సిబ్బందితో పాటు సెక్టోరల్, రూట్ అధికారులుగా 12 మందిని నియమించారు. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం పోలింగ్ సిబ్బంది ఆయా కేంద్రాలకు ఈవీఎంలతో చేరుకున్నారు. ఈ సందర్భంగా లచ్చన్నపాలెం, కొండల అగ్రహారం, మాకవరపాలెం, తదితర పోలింగ్ కేంద్రాలను ఏఆర్వో మురళీమోహన్‌రావు పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట డీటీ శంకర్రావు ఉన్నారు.



మాకవరపాలెంలో పోలింగ్ కేంద్రానికి వస్తున్న సిబ్బంది



కొండలఅగ్రహారంలో సిబ్బందికి సూచనిస్తున్న ఏఆర్వో

పోలింగ్ విధులకు 1600 మంది సిబ్బంది

- ప్రత్యేక బందోబస్తు మధ్య చేరిన సామగ్రి
- నర్సీపట్నం నియోజకవర్గంలో 292 పోలింగ్ కేంద్రాలు
- అన్ని కేంద్రాల వద్ద వెబ్ కెమెరాలు



ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షామియానాల వద్ద విధుల కోసం వచ్చిన సిబ్బంది



పాయకరావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో పోలింగ్ బూత్‌ల వద్ద ఏర్పాట్లు



ఈవీఎంల సీళ్లు సరి చూసుకుంటున్న సిబ్బంది



ఈవీఎంలు, సామగ్రి తీసుకుని బస్సుల వద్దకు వెళ్తున్న సిబ్బంది



కొరుప్రోలు పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లు



కోటవురట్లలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రం

నక్కపల్లి: సోమవారం జరిగే సార్వత్రిక ఎన్నికలకు సంబంధిచి పోలింగ్ సామగ్రి కేంద్రాలకు చేరింది. ఆదివారం ఉదయం నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ల వద్ద పీవోలకు, ఏపీవోలకు సామగ్రిని పంపిణీ చేశారు. నియోజకవర్గంలో నాలుగు మండలాలను 28 రూట్లుగా 28 సెక్టార్లుగాను 28 జోన్‌లుగాను విభజించారు. జోన్, రూట్, సెక్టోరల్ ప్రత్యేక అధికారులను నియమించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో సిబ్బందితో పాటు, ఎన్నికల సామగ్రి, ఈవీఎంలు, బందోబస్తు కోసం నియమించిన పోలీసులను గ్రామాలకు తరలించారు. 20 ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సామగ్రి పంపిణీ ఏర్పాట్లు చేశారు. ఈవీఎంలను ఇక్కడే తనిఖీ చేసుకుని పోలింగ్ కేంద్రాలకు వెళ్లాలని ఆర్వో గీతాంజలి పేర్కొన్నారు. సుమారు 1600 మందిని పోలింగ్ విధుల కోసం వినియోగిస్తున్నారు. పోలింగ్ కోసం వివిధ శాఖల్లో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులతోపాటు, ఆశా కార్యకర్తలు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను వినియోగిస్తున్నారు. మొత్తం 292 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. అన్ని కేంద్రాల వద్ద వెబ్ కెమెరాలు ఏర్పాటు చేశామని 48 అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్టు ఆర్వో తెలిపారు. ఉదయం పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న వారి పేర్లు ఓటర్ల జాబితాలో మార్క్ చేశారు. విధుల కోసం వచ్చిన సిబ్బందికి భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో సిబ్బందిని ఎన్నికల సామగ్రి, ఈవీఎంలు, వీవీప్యాట్లను ఆయా గ్రామాల్లో ఉన్న పోలింగ్ స్టేషన్లకు తరలించారు. సీఐలు విజయ్‌కుమార్, అప్పలరాజు, అప్పన్నల పర్యవేక్షణలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ సిబ్బంది, సామగ్రితో గ్రామాలకు వెళ్లే వాహనాలకు బందోబస్తు కల్పించారు. పోలింగ్ సామగ్రి పంపిణీ ప్రక్రియను ఎన్నికల పరిశీలకులు రాకేష్‌కుమార్ పరిశీలించారు.

పాయకరావుపేట : మండలంలో గల 24 గ్రామాల్లో గల 90 పోలింగ్ కేంద్రాల వద్ద అధికార యంత్రాంగం పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేశారు. మండలంలో 79,450 మంది ఓటర్లు నేడు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఆయా పోలింగ్ కేంద్రాలకు ఎలక్ట్రనిక్ ఓటింగ్ (ఈవిఎమ్) మిషన్లు, ప్రభుత్వ సిబ్బంది హాజరయ్యారు. పోలింగ్ కేంద్రం వద్ద ఓటింగ్ వినియోగించుకునే ఓటర్ల కోసం టైట్స్ వేశారు. పోలింగ్ కేంద్రాల్లో అధికార యంత్రాంగం పోలింగ్ ఏర్పాట్లను చకచక చేస్తున్నారు. గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఎస్.రాయవరం : మండంలో సోమవారం జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఏఆర్వో జయలక్ష్మి తెలిపారు. మండలంలో 75 పోలింగ్ బూత్‌ల ద్వారా సోమవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ మేరకు పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది అందరూ చేరుకున్నట్టు చెప్పారు. పోలింగ్ కేంద్రాలు వద్ద ఓటర్లు సౌకర్యార్థం, టెంట్లు ,తాగునీరు సదుపాయం ఏర్పాటు చేశామన్నారు. దివ్యాంగులకు వీల్ చైర్స్ కూడా అందుబాటులో ఉంచామన్నారు.

కోటవురట్ల: ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. మండలంలో 43,813 మంది ఓటర్లు ఉండగా 25 గ్రామ పంచాయతీలలో 54 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ కేంద్రాల వద్ద పోలీసు పర్యవేక్షణ పెట్టి పటిష్ట భద్రత చర్యలు తీసుకున్నారు.

ఘనంగా శంకర జయంతి



ఆలయ ప్రాంగణంలో భజన చేస్తున్న భక్తులు

ఏయూ క్యాంపస్: జీవీఎంసీ 20వ వార్డులోని అసంగానంద ఆశ్రమం ప్రాంగణంలో నిర్మించిన మృత్యుంజయేశ్వర ఆలయ సముదాయంలో శంకర జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ఆదిశంకరుల విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంత్రం ఆధ్యాత్మిక గీతాలాపన, భజన కార్యక్రమం నిర్వహించారు.

గంగాలమ్మతల్లి గుడి నిర్మాణానికి విరాళాలు



మూలపేటలోని గంగాలమ్మతల్లి గుడికి విరాళం అందజేస్తున్న భక్తులు

మునగపాక: మండలంలోని మూలపేటలో నిర్మిస్తున్న గంగాలమ్మ తల్లి ఆలయానికి భక్తులు విరాళాలు అందజేస్తున్నారు. ఆదివారం మునగపాకకు చెందిన ధర్మ జగన్నాథరావు-అచ్యుతగౌరీ దంపతులు రూ.5116, వెలగా ధర్మసూరి అప్పలనాయుడు-పద్మలత దంపతులు రూ.5116, గంగ సూరప్పారావు-కుమారి దంపతుల కుమారులు రమేష్,లీలా మహేష్‌లు రూ.11,111 నగదును విరాళంగా అందజేశారు.